జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగరెడ్డి

ప్రజలు, పార్టీ, ప్రభుత్వానికి వారధిగా...

సమస్యలను పరిష్కరిస్తా

- నూతన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగరెడ్డి

చిత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ప్రజలు, తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వానికి మధ్య వారధిగా వుంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషి చేసి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనకు ఇచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకుని జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేయడానికి పక్కాగా పూనుకుంటానని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన షణ్ముగరెడ్డి పేర్కొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన షణ్ముగరెడ్డి ఆదివారం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసే సాధారణ కార్యకర్తలను సైతం తెలుగుదేశం పార్టీ అదలం ఎక్కిస్తుందనడానికి తన నియామకం ఒక ఉదాహరణ అన్నారు. క్షేత్ర స్థాయిలో నాయకులను తయారు చేసే ఫ్యాక్టరీ తెలుగుదేశం పార్టీ అని, ఈ ఫ్యాక్టరీలో తాను కార్యకర్తగా చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తుంటే తనను గుర్తించి పార్టీ అధిష్టానం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించిందన్నారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలను కలుపుకుని జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వీలైనంత త్వరలో తాను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ళి మరింత పటిష్టం చేయడానికి శక్తివంచన లేకుండా పాటుపడుతానన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ప్రజా సంక్షేమమే...

కూటమి ప్రభుత్వం ధ్యేయం

జనసేన నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్

నాయుడుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని జనసేన నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ పేర్కొన్నారు. ఆదివారం పెళ్లకూరు మండలంలో పునాబాక గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ జండాను జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్, పార్టీ మండల అధ్యక్షుడు మల్లాం విజయ్, పునాబాక గ్రామ జనసేన నాయకుడు తాళ్ళరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా కూటమి ఐక్యతను కొనసాగించే విధంగా జనసేన నాయకులు జనసైనికులు నడుచుకోవాలని ఎఎంసి చైర్మన్, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, ఏఎంసి డైరెక్టర్ కేశవరెడ్డి, నాయుడుపేట మండల అధ్యక్షులు ఏఎంసి డైరెక్టర్ గిండి సతీష్, పెళ్లకూరు ఉపాధ్యక్షులు కుంపటి శ్రీను, అరిగల శివ, అరిగల ఉదయ్, బాలు శెట్టి, సురేష్,చంద్రశేఖర్, ఉపేంద్ర, పురుషోత్తం, సందీప్, భాను, సూళ్లూరుపేట నాయకులు పనబాకా మునిస్వామి, శ్రీకాళహస్తి నాయకులు పేట చిరంజీవి, వీర మహిళలు రోహిణి, సల్మా, హేమ, జనసైనికులు పాల్గొన్నారు.

విధేయతకు... కీలక పదవులు

-తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలుగా పనబాక, ప్రధాన కార్యదర్శిగా దివాకర్‌రెడ్డి

సుదీర్ఘ కసరత్తు...!

పనబాక లక్ష్మి - డాలర్ దివాకర్‌రెడ్డి

ప్రభాతవార్త-తిరుపతి:
అధికార కూటమి ప్రభుత్వంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారాలోకేశ్ సామాజిక సమీకరణాలు, పార్టీ సంక్షేమం, విధేయతను గుర్తించి సుదీర్ఘ కసరత్తు తరువాత తిరుపతి పార్లమెంట్ జిల్లాలో కీలక పదవులను ఇద్దరు ముఖ్యనేతలకు కట్టబెట్టారు. పార్లమెంట్ జిల్లా అధ్యక్షురాలుగా మాజీ కేంద్రమంత్రి, టిటిడి బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి,ప్రధాన కార్యదర్శిగా తుడ చైర్మన్, టిటిడి ఎక్స్‌ఎఫిషియోసభ్యుడు సి. దివాకర్‌రెడ్డిని నియమించారు. ఈ రెండు పదవులు పార్టీలో ఎంతో కీలకం. వీరి నాయకత్వంలో పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నేతలు, పార్టీ ముఖ్యనేతలు పనిచేయాల్సి ఉంటుంది. ఇంకా పార్టీ సంస్థాగత ఎన్నికలు జిల్లా,మండల, గ్రామస్థాయి నియోజకవర్గాల పదవులు కూడా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల నేతృత్వంలోనే పూర్తిచేయాల్సి ఉంది. పార్టీకి చేస్తున్న సేవలు, విధేయతను గుర్తించి టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు నాయుడు, యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి,మంత్రి నారాలోకేశ్ తిరుపతి పార్లమెంట్ జిల్లాలో పార్టీని బలోపేతంచేసే దిశగా అందరినీ కలుపుకుని పనిచేసే నాయకుల చేతిలో బాధ్యతలు పెట్టారు. మరీ రానున్న రోజుల్లో ఈ ఇద్దరు నేతలు ఎంతవరకు పార్టీలో కార్యకర్తలు,నేతలను కలుపుకుని పనిచేస్తారనేది సంస్థాగత పదవులు పందేరంలో తెలిసిపోనుంది.

-సీనియార్టీతోనే పరబాకకు అవకాశం:

తెలుగుదేశంపార్టీలో చేరడానికి ముందు పనబాకలక్ష్మి నెల్లూరుజిల్లా పార్లమెంట్‌స్థానం నుండి అనేక దఫాలుగా కాంగ్రెస్ పార్టీతరపున ఎంపిగా గెలుపొందారు. ఈమె 11వ,12వ 14వ లోక్‌సభకు ప్రాతినిద్యం వహించారు. 2009లో బాపట్ల పార్లమెంట్ స్థానం నుండి గెలిచి 2004-2009 సంవత్సరం మధ్యకాలంలో ప్రధాని మన్మోహన్‌సింగ్ మంత్రివర్గంలో ఆమె కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రిగా పనిచేశారు. 2013లో రాజకీయపరిణామాలతో కాంగ్రెస్‌పార్టీని వీడి తెలుగు దేశంలో చేరారు. 2019 ఎన్నికలకు ముందు ఆమె టిడిపిలో చేరి, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా టిడిపి తరపున పోటీ చేసి ఓడిపోయారు. తిరుపతి ఎంపిగా బల్లి దుర్గాప్రసాద రావు మృతితో ఉప ఎన్నికల్లోనూ పనబాకకే అవకాశం ఇచ్చారు. అయినా ఆ ఎన్నికల్లో ఆమె ఓటమిచవిచూశారు. ఆ తరువాత తిరుపతి పార్లమెంట్ పరిధిలో టిడిపి నేతలకు దూరంగా ఉంటూ పార్టీ కార్యకలాపాల్లోనూ చురుగ్గాలేకపోయారు. ఈ నేపథ్యంలో పార్టీ సామాజిక సమీకరణాల అంచనాలో ఎస్సీ వర్గానికి చెందిన పనబాక లక్ష్మికి తిరుపతిపార్లమెంట్ అధ్యక్షురాలి పదవిని కట్టబెట్టారు. మరీ ఆమె పార్టీలో అందరినీ ఎంతవరకు కలుపుకుని పనిచేస్తారనేది మాత్రం కాలమేసమాధానం ఇవ్వనుంది.

-యువనేత..విధేయతతో డాలర్‌కు మరోపదవి:

తిరుపతి రూరల్ పెరుమాళ్ళపల్లికి చెందిన డాలర్స్‌గ్రూప్ అధినేత సి.దివాకర్‌రెడ్డి యువనేత కావడం, ఆయన టిడిపిలోచేరిన అతి తక్కువ కాలంలోనే పార్టీలో విధేయుడుగా మెలగి తనదైన శైలిలో తిరుపతి,చంద్రగిరిలో ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపులో కీలకపాత్ర పోషించడం జరిగింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని 2025 మేనెలలో సి.దివాకర్‌రెడ్డికి అత్యంత ప్రధానమైన తుడ చైర్మన్ పదవికి సిఎం చంద్రబాబునాయుడు నామినేటెడ్ చేసి బాద్యతలు అప్పగించారు. ఆ తరువాత టిటిడి బోర్డులో ఎక్స్‌ఎఫిషియో సభ్యుడుగా కూడా నియమించారు.ఇప్పుడు గత ఎనిమిదినెలల కాలంలో అటు పార్టీలో కార్యక్రమాలను,ఇటు తుడలో అభివృద్ధిని పరుగులు తీయించి అనేక ప్రజాపయోగ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటీవలే శెట్టిపల్లి భూముల సమస్యల పరిష్కారం, ఆపరేషన్ స్వర్ణ పేరుతో తొండవాడ నుండి శ్రీకాళహస్తి వరకు స్వర్ణముఖి నదిని ప్రక్షాళన చేసి, అక్రమణలు తొలగించేందుకు, పరిశుభ్రం చేసేందుకు పెద్దఎత్తున ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యాచరణతో తిరుమలకేగాక తిరుపతి,రేణిగుంట, ఏర్పేడు, తిరుపతి రూరల్, శ్రీకాళహస్తి ప్రాంతవాసుల తాగునీటికి కూడా ప్రజలకు ఇబ్బందులు ఉండవని గుర్తించారు. దీన్ని అమలుచేయడానికి రాష్ట్రమంత్రి నారాలోకేశ్ ఆశీస్సులు, సహకారం పుష్కలంగా లభించింది.

జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శిగా సునీల్ కుమార్ చౌదరి

సునీల్‌కుమార్ చౌదరి

తవణంపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త: జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కొండ్రాజుకాల్వ గ్రామానికి చెందిన వై.సునీల్ కుమార్ చౌదరిని నియమిస్తూ ఆపార్టీ అధిష్టానం ఆదివారం ప్రకటించింది.చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌రావు ప్రధాన అనుచరుడిగా వున్న సునీల్ కుమార్ చౌదరి రియల్ ఎస్టేట్, వ్యాపారం రంగంలో వుంటూ 1997 నుండి మండలంలో క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఈనేపథ్యంలో 2004, 2019 సంవత్సరంలో జరిగిన మండల పార్టీ ఎన్నికల్లో పార్టీ అధ్యక్ష పదవిని ఆశించారు. అయితే ఆపదవి దక్కకపోయినప్పటికి నిరాశ చెందకుండా పార్టీలో క్రియాశీలకంగా వుంటూ మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. దీనితో 2021లో సునీల్‌కుమార్ చౌదరిని జిల్లా పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. తిరిగి అదే ఏడాది క్లస్టర్ ఇన్‌చార్జిగా నియమితులై చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు అనుచరుడిగా కొనసాగుతున్నారు. ఈనేపథ్యంలో పార్టీ అధిష్టానం ఆదివారం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను నియమిస్తూ ప్రకటన చేసింది. ఇందులో భాగంగా సునీల్ కుమార్ చౌదరి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఇప్పటి వరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూతలపట్టు నియోజవర్గానికి చెందిన బంగారుపాళ్యం మండలం తుంబపాళ్యంకు చెందిన కోదండయాదవ్ కొనసాగుతున్నారు. తిరిగి ఇదే నియోజవర్గానికి చెందిన తవణంపల్లె మండలం కొండ్రాజుకాల్వకు చెందిన సునీల్ కుమార్ చౌదరిని జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి వరించింది. దీనితో ఆయన అనుచరులు, పార్టీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా సునీల్‌కుమార్ చౌదరి 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తాను చేసిన కృషిని గుర్తించి తనపై ఎంతో నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి కట్టబెట్టిందని తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఈపదవికి ఎంపిక చేసిన సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే మురళీ మోహన్, జిల్లా, మండల పార్టీ నాయకులకు పాదాభివందనాలు చేస్తూ జిల్లా పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

సమన్వయంతో పార్టీ బలోపేతమే లక్ష్యం : డాలర్

డాలర్ దివాకర్‌రెడ్డి

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు నియామకాల జాబితాను సీఎం నారా చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం దివాకర్ రెడ్డి చేసిన కృషి,తుడా చైర్మన్‌గా అనతికాలంలోనే అమలు చేస్తున్న విధానాలు,అభివృద్ధి ప్రణాళికలు సత్ఫలితాలను ఇచ్చాయి. 70 ఏళ్లగా పరిష్కారం కాని శెట్టిపల్లె భూ సమస్యను పరిష్కరించడం, స్వర్ణముఖి ప్రక్షాళన,శ్రీకాళహస్తి మాస్టర్ ప్లాన్ అమలు వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను చేపట్టారు. దివాకర్ రెడ్డి పనితీరు, ముందుచూపు ను గుర్తించిన టిడిపి అధిష్టానం ఆయనకు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిని కట్టబెట్టింది. సమన్వయంతో పార్టీ బలోపేతమే లక్ష్యం.. ఘన చరిత్ర కలిగిన టిడిపి కి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందని తుడా చైర్మన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు... పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు నాయుడుకి,మంత్రి నారా లోకేష్ కి,పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపిన ఆయన,తిరుపతి జిల్లాలో టిడిపిని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి అడుగు ఉంటుందని చెప్పారు. నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళతామని చెప్పారు. యువ నాయకులు మంత్రి నారా లోకేష్ తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించారన్నారు. పార్టీ అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తివంచన లేకుండా, మనసా కర్మణా పని చేస్తానన్నారు.ప్రతి కార్యకర్తకు అండగా నిలబడతానని చెప్పారు.

రెండు చుక్కలతో...

అంగవైకల్యానికి అద్భుత చిట్కా

- కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు

చిత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: చిన్నారులకు రెండు చుక్కలు వేసి అంగవైకల్యం నుండి కాపాడే అద్భుత చిట్కా పోలియో చుక్కలని కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడులు పేర్కొన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ఆదివారం కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం పోలియో వ్యాధి జిరో దశలో వున్నప్పటికీ ప్రక్క రాష్ట్రాల్లో పోలియో కేసులు నమోదు అవుతుండటంతో మన రాష్ట్రంలో సంవత్సరానికి ఒక రోజు పోలియో చుక్కల కార్యక్రమంను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని 69పిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిల పరిధిలో 0-5 సంవత్సరాల్లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించడానికి 142 రూట్ల ద్వారా 212 వాహనాలు ఉపయోగించి, 1,415 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసి 5,800 మంది సిబ్బందితో 2.94.600 పోలియో వాక్సిన్ డోసులు వేయడానికి సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో 0-5 సంవత్సరంలోపు వున్న పిల్లలందరికీ ఆదివారం పోలియో చుక్కలు వేయించాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలులోపు వున్న పిల్లలందరినీ గుర్తించి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజ ఆవిష్కరణకు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. డిఎంహెచ్‌ఓ డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ జిల్లాలో పోలియో చుక్కల కార్యక్రమం 3రోజుల పాటు జరుగుతుందని, మొదటి రోజు పోలియో బూత్‌లో పిల్లలకు వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారని, 2, 3వ రోజు ఇంటింటి ముందు ఎస్, పి మార్కులు వేస్తూ మిగిలిన పిల్లలకు పోలియో చుక్కలను వైద్య సిబ్బంది వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, అడిషనల్ డిఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటప్రసాద్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతరావు, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, ప్రొగ్రాం అధికారులు, వైద్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థినిలు, ఎఎన్ ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ ఇదే విజయం

- వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

వెంకటగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు పెట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఎన్ జే ఆర్ భవనంలో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్ప లతారెడ్డి, పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, మండల పార్టీ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, చింతల శ్రీనివాసులరెడ్డి, కళ్యాణ్ రెడ్డి, జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ హరికృష్ణ, కౌన్సిలర్లు కళ్యాణి, విజయలక్ష్మి, పూజారి లక్ష్మి, శంకరయ్య, ధనియాల రాధా, సుబ్బారావు, నాయకులు దశదినమిరెడ్డి, సిపిఎల్ నరసింహారావు, నాగయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన, నిరంతరాయ...

విద్యుత్ సరఫరాయే లక్ష్యం

రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్

సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే నాని,శవశంకర్ లోతేటి

తిరుపతి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇంధన పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా తిరుపతిలోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్‌లో ఏపీఎస్పీడీసీఎల్ ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఎగ్జిబిషన్ లోని ప్రతి స్టాల్‌ను సందర్శిస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. అయి ప్రాజెక్టులను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టాల్స్ ఏర్పాటు పట్ల విద్యార్థులను, ఉపాధ్యాయులను, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేయడం ద్వారా రైతులకు మరింత నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. పీఎం సూర్యఘర్ పథకం కింద 20 లక్షల గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక రంగాల్లో అవగాహనను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అంతకుముందు ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ ఎగ్జిబిషన్లోని ప్రతి స్టాల్ ను అద్భుతంగా ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ రెండు రోజులు పాటు విద్యార్థులు ఆనందంగా స్టాల్స్ ని సందర్శించడం సంతోషదాయకమన్నారు విజేతలకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేసంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వక్తృత్వపు, స్టాల్స్ ఏర్పాటు పోటీల్లో విజేతలకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందజేశారు. క్విజ్ పోటీల్లో కడప జిల్లా నుంచి జీవీవీ నాగిరెడ్డి (10వ తరగతి, ఏపీ మోడల్ స్కూల్,ఖాజీపేట), ఇ.నాగ రిషిత (10వ తరగతి ఏపీ మోడల్ స్కూల్, ఖాజీపేట), వై. ప్రణీత్ రెడ్డి (9వ తరగతి, ఎస్సీ సీఎం మున్సిపల్ హై స్కూల్, రామేశ్వరం, ప్రొద్దటూరు), వి. వైష్ణవి (9వ తరగతి, వైవిఎస్ మున్సిపల్ హై స్కూల్, ప్రొద్దటూరు) బృందం విజేతగా నిలిచింది. ఇక ఎస్. అఫీఫా ఫిర్దౌజ్ (9వ తరగతి), ఎంసీ సాయికిరణ్ (9వతరగతి), పి సమీరా భాను (9వ తరగతి), కె ప్రణీత సాయి శ్రీయాదవ్ (8వతరగతి), రవీంద్ర విద్యానికేతన్ కర్నూలు బృందం ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే పి.ధాత్రి సాయి (9వతరగతి) కే.మోక్షిత (9వ తరగతి, జిల్లా పరిషత్ హై స్కూల్, వరిగొండ), జి. రూపిక (9వ తరగతి) ఎస్కే సనీలా (9వ తరగతి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కావలి) బృందం తృతీయ స్థానంలో నిలిచారు. ఇకవక్తృత్వపు పోటీల్లో తిరుపతి సర్కిల్ గూడూరులోని సిఎస్ ఎం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జె. అద్రిజా రావు మొదటి స్థానంలో నిలువగా, చిత్తూరు జిల్లా పైపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కే.మనీషా ద్వితీయ స్థానంలోనూ, అనంతపురం జిల్లాలోని లక్ష్మి సినర్జీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న టి. యశస్విని తృతీయ స్థానంలో నిలిచి మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, జ్ఞాపకలను అందుకున్నారు.స్టాల్స్ నిర్వహణ పోటీల్లో పిఎమ్ సూర్యఘర్ ప్రాజెక్టును రూపొందించిన తిరుపతి గీతం హైస్కూల్ విద్యార్థులు యం.సి. రుషిల్ సాయి (9వ తరగతి), కె. తేజేశ్వర్ (9వ తరగతి)లు మొదటి స్థానంలో నిలువగా,ఎలక్ట్రిసిటీ మీటర్ రీడింగ్ అంశంలో ప్రాజెక్టును రూపొందిచిన తొండవాడ మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు కే.లాస్య ప్రియ 5వతరగతి), ఐ.ప్రతిభ (5వతరగతి) ద్వితీయ స్థానంలోనూ, తిరుపతి కేంద్రీయ విద్యాలయంలో 7వతరగతి విద్యార్థులు ఎం.రేవంత్ శస్వత్, ఎస్.ఆర్ణ,డి.తనుశ్రీ, ఎం.శాన్విక్ లుసోర్స్ ఆఫ్ జనరేషన్ ప్రాజెక్టును రూపొందించి తృతీయ స్థానంలో నిలిచి మంత్రి చేతుల మీదుగా జ్ఞాపిక ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, చంద్రగిరి నియోజకవర్గ శాసన సభ్యులు వెంకట మణి ప్రసాద్, సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు నెలవల విజయశ్రీ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు కే. గురవయ్య, పి. అయుబ్ ఖాన్, కె.రామ మోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె రమణాదేవి, కె.ఆదిశేషయ్య, పీ.హెచ్. జానకిరామ్, ఎం.ఉమాపతి, పి.సురేంద్ర నాయుడు, ఎం.మురళి కుమార్, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. చంద్రశేఖర రావు, తదితరులు

సంస్కృత వర్సిటీలో ఘనంగా ఉత్కల కేసరి జయంతి

తిరుపతి విద్య, డిసెంబర్ 21 ప్రభాతవార్త: జాతీయ సంస్కృత వర్సిటీలో ఆదివారం ఆధునిక ఒరిస్సా శిల్పి పూజ్యశ్రీ ఉత్కల కేసరి డా.హరేకృష్ణ మహతాబ్ 125వ జయంతి, మూడురోజుల జాతీయ సదస్సు ప్రారంభోత్సవం విశ్వవిద్యాలయ ఉత్కలపీఠం ఆధ్వర్యంలో వర్సిటీ లో నిర్వహించడం జరిగింది. ప్రత్యేకించి ఈ మూడురోజుల సదస్సు ఆధునిక ఒరిస్సా రాజ్య విశేషాలు, ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా తిరుపతి ఎమ్.ఎల్.ఎ ఆరణి శ్రీనివాసులు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం గౌరవ ఎమ్మెల్యే ఉత్కరపీఠం ద్వారా నిర్వహించిన డా.హరేకృష్ణ మహతాబ్ మరియు ఉత్కల పీఠం ఎగ్జిబిషన్‌ను ప్రారంభించడం జరిగినది. ఆయన మాట్లాడుతూ డా.హరేకృష్ణ మహతాబ్ జయంతి ఇంత అంగరంగ వైభవంగా చెయ్యడం, అందులో భాగస్వామి అవ్వడం మహద్భాగ్యంగా భావిస్తున్నాను.

చదరంగంలో ముంబై...

టెన్నిస్‌లో రోపర్, మద్రాసులు గెలుపు

ఐఐటిలో ముగిసిన 58వ ఐఐటి స్పోర్ట్స్ మీట్

విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త: తిరుపతి ఐఐటిలో 7 రోజుల పాటు జరిగిన 58వ ఇంటర్ ఐఐటి స్పోర్ట్స్ మీట్ ఆదివారం రాత్రితో ముగిసాయి. వారం రోజుల పాటు 23 ఐఐటిలకు చెందిన వారు పాల్గొన్నారు. ఆదివారం సంబరంగా జరిగిన ముగింపుకు డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ అధ్యక్షత వహించ

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

పాలసముద్రం డిసెంబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని తిరుమలరాజపురం గ్రామ కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్షి మ్మ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు, నాయకులకు కేక్ పంచి పెట్టింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు మరియు పార్టీ నాయకులు హాజరయ్యారు.

ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

సదుం,డిసెంబర్ 21 ప్రభాతవార్త: మండల పరిధిలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ధనంజయ రెడ్డి, అమరావతి పుట్రాజు, సోమల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శివానందరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఇమ్రాన్, అమ్ముగారిపల్లి రమేష్‌రెడ్డి, మల్ రెడ్డి , వాసు,మాజీ ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, మస్తాన్, మాజీ సర్పంచ్ సయ్యద్ బాషా, సర్పంచ్లు ఉషారాణి, హనుమంతు రెడ్డి, నారాయణ రెడ్డి,మురళి రెడ్డి, అనితా కుమారి, ఎంపీటీసీ మల్లికార్జున, సీతాపతి, ఐటీ వింగ్ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, పాల్గొన్నారు.

డ్రోన్ ద్వారా అసాంఘిక కార్యకలాపాల నివారణ

సదం డిసెంబర్ 21 ప్రభాతవార్త డ్రోన్ ద్వారా అసాంఘిక కార్యకలాపాలను నివారించేందుకు కృషి చేయనున్నట్లు ఎస్సై షేక్షావల్లి తెలిపారు. ఆదివారం సదుం బస్టాండులో డ్రోన్ ఎగురవేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

3965 మందికి పోలియో చుక్కలు

సదుం,డిసెంబర్ 21 ప్రభాతవార్త: ఆదివారం చదువు మండలంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 3965 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు చెరుకువారిపల్లె ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ చరణ్ తెలిపారు. ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

తవణంపల్లె ఎస్సైగా నాయక్ బాధ్యతల స్వీకరణ

తవణంపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త: తవణంపల్లె మండల ఎస్సైగా డాక్టర్ నాయక్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. తవణంపల్లె ఎస్సైగా పనిచేస్తున్న చిరంజీవిని చిత్తూరు వన్‌టౌన్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ విఆర్‌లో వున్న డాక్టర్ నాయక్‌న తవణంపల్లె ఎస్సైగా నియమిస్తూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి గత వారం రోజుల క్రితం ఉత్వర్వులు జారీ చేశారు.

తహశీల్దార్‌గా మాధవరాజు బాధ్యతల స్వీకరణ

తవణంపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త: తవణంపల్లె మండల తహశీల్దార్‌గా ఎస్.మాధవరాజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

పలమనేరులో పల్స్ పోలియో విజయవంతం

పలమనేరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: పలమనేరులో పల్స్‌పోలియో విజయవంతమైంది. పలమనేరు అర్బన్‌లో 25 పోలింగ్ బూత్‌లలోనూ ఆర్టీసీ బస్టాండులో ఒక బూత్‌లోనూ పోలియో చుక్కలు వేశారు. ఈ నెల 22,23 తేదీల్లో ఇంటింటికీ వెళ్ళి పోలియో చుక్కలు వేయాలని మున్సిపల్ కమీషనర్ ఎన్‌వి రమణారెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్‌తో పాటు డా.సురేఖ పలమనేరులో అన్నిబూత్‌లను సందర్శించారు. సబ్ యూనిట్ అధికారి జయశంకర్, సూపర్‌వైజర్ ఉషారాణి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

పలమనేరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 53వ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం పలమనేరులో ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయం నుండి ఊరేగింపుగా వెళ్ళి మార్కెట్ కమిటీ వద్ద వైఎస్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, పట్టణ పార్టీ అధ్యక్షుడు హేమంత్‌కుమార్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు చెంగారెడ్డి, కమాల్‌బాషా. మండీ సుధ, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యం కోసం సఖి సురక్ష

చిత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: డ్వాక్రా మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెప్మా ఆధ్వర్యంలో 'సఖి సురక్ష' ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ అన్నారు. ఈ నెల 22, 23వ తేదీల్లో చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో జరిగే ఈ కార్యక్రమానికి చిత్తూరు నగర పరిధిలోని డ్వాక్రా మహిళలు హాజరై ఉచితంగా నిర్వహించే స్క్రీనింగ్, స్కానింగ్ పరీక్షలను నిర్వహించుకోవాలన్నారు. సోమవారం 1-20 డివిజన్ల పరిధిలోని మహిళలకు, మంగళవారం 21-50 డివిజన్ల పరిధిలోని మహిళలు ఈ ఉచిత స్క్రీనింగ్, స్కానింగ్ కార్యక్రమాలకు హాజరు కావాల్సి వుంటుందన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా వైద్యసేవలు అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వైద్య పరీక్షలకు హాజరయ్యే మహిళలు ఆధార్‌కార్డు, ఆధార్‌కార్డుతో అనుసంధానం అయిన ఫోన్‌నెంబర్ తీసుకురావాలన్నారు.

నేడు పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక

చిత్తూరుహెల్త్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు చిత్తూరు జిల్లా పాత పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

యాదమరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం యాదమరి వైకాపా కార్యాలయంలో జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఎంపిపిసురేష్‌బాబు, వైకాపానాయకులుకబీర్, కరుణాకర్ ,వెంకటరమణ, పెద్దసంఖ్యలోకార్యకర్తలుపాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జన్మదినం

గుడిపాల, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినంను ఆదివారం మండల పరిధిలోని గుడిపాల, చీలాపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుల ప్రసాద్‌రెడ్డి, ప్రకాష్, మధుసూధన్‌రాయల్, సుధాకర్ నాయుడు, గడ్డం విజయ్, చిట్టిబాబు, కృష్ణమూర్తి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

జననేత వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

బంగారుపాళ్యం, డిసెంబర్ 21 ప్రభాతవార్త: వైఎస్ఆర్‌సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం బంగారు పాళ్యంలో వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. బంగారుపాళ్యం రాజా వీధిలో వెలసిన గ్రామ దేవత ముత్యాలమ్మ ఆలయంలో వైఎస్ జగన్ పేరిట ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. భారీ ఎత్తున ఏర్పాటు చేసిన కేక్‌ను మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సునీల్‌కుమార్, లలితకుమారిలు కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా, మండల వైకాపా కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎంపిపి అమరావతమ్మ, జడ్పీటిసీ సోమశేఖర్, వైస్ ఎంపిపిలు శిరీష్‌రెడ్డి, జయకుమార్‌లు, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్‌కుమార్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ త్తురెడ్డి, మండల వైకాపా యువత అధ్యక్షులు జగదీష్, వైకాపా నాయకులు కృష్ణమూర్తి, ప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, నాగరాజు, మహేంద్ర, సర్ధార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి మారుపేరు వైయస్ జగన్

ప్రభాతవార్త తడ

సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తడ వైసిపి కన్వీనర్ కెళివి ఆర్ముగం పేర్కొన్నారు. ఆదివారం వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం తడ బస్టాండ్ వద్ద భారీ కేక్ కట్ చేసి అధినేతకు శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం తడ వైసిపి కన్వీనర్ కెళివి ఆర్ముగం ఆధ్వర్యంలో జరిగింది రమేష్, నందా రెడ్డి, మురుగన్, చిన్నప్పన్ రమేష్, వాసు మొదలయార్, మునిరత్నం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్,దొర రెడ్డి, వినోద్,అనిష్,రాజ్ కుమార్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం : రూ. 30వేలు ఆస్తినష్టం

చౌడేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: గడ్డివామి దగ్ధమై రూ. 30వేల వరకు ఆస్తినష్టం సంభవించిన సంఘటన ఆదివారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని పెద్దకొండామర్రి పంచాయతీ కోటూరు చిన్నసిద్ధప్ప పాడిపరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నాడు. తన ఇంటికి సమీపంలో గల గడ్డివామికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. పుంగనూరు నుంచి అగ్నిమాపక సిబ్బంది తరలివచ్చి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు.

ఆన్‌లైన్ టిక్కెట్లతో దర్శనం శులభతరం : ఏకాంబరం

బోయకొండ(చౌడేపల్లి), డిసెంబర్ 21 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం దేవస్థానాల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్ల కొనుగోలు వల్ల దర్శనాలు శులభతరమవుతాయని బోయకొండ గంగమ్మ ఆలయ ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరం అన్నారు. ఈమేరకు బోయకొండపై ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ కౌంటర్‌ను ఆయన ప్రారంభించారు. శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయానికి విశేష దినాల్లో యాత్రీకుల రద్దీ వుంటుందన్నారు. ముఖ్యంగా ప్రతి ఆదివారం వేలాదిగా భక్తులు తరలివస్తుంటారన్నారు. వారందరికీ ఆలయంలో ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేస్తామన్నారు. జనవరి నుంచి ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు పొందినవారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.

జగన్మోహనుడికి జయమే కలగాలి : వైకాపా

చౌడేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి రాబోయే రోజులన్నీ జయమే జరగాలని వైకాపా శ్రేణులు ఆకాంక్షించాయి. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రతి పంచాయతీలోనూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాల వద్ద నివాళులర్పించి, మాజీ సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటం వద్ద భారీ కేక్‌లు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. . వైకాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, మండలాధ్యక్షుడు గాజుల రామ్మూర్తి, విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్‌భరత్, మాజీ ఎంపిపిలు కూరపర్తి అంజిబాబు, రుక్మిణమ్మ, నాయకులు మిద్దింటి శంకరనారాయణ, శ్రీరామ్ భరత్‌వరుణ్, గ్రెంధెం మంజునాథ్, హరీష్‌రాయల్, జంగాలపల్లి రమణ, నున్నా భాస్కర్ ఆయా పంచాయతీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

కల్లూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: పులిచెర్ల మండలంలోని మూడు ప్రాథమిక కేంద్రాలు పులిచెర్ల, కల్లూరు, యల్లంకి వారిపల్లె పరిధిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు యల్లంకి వారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ యల్లయ్య పేర్కొన్నారు. పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజవంతం

యర్రావారిపాలెం, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మండలం నెరబైలు పి ఎచ్‌సి పరిధిలోని ఏఎన్ఎమ్‌లు ఆశ వర్కర్‌లు, అంగన్వాడీ వారికి డాక్టర్ సుమంత్, ఆరోగ్య విస్తరణ అధికారి నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ సి పరిధిలోని ఏఎన్ఎమ్‌లు, ఆశావర్కర్ లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడిగా జ్ఞానశేఖర్

పూతలపట్టు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మండలంలో పి కొత్తకోట చెందిన సాంఘిక సంక్షేమ శాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర సంఘం విజయవాడ గాంధీనగర్ లోని ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం నందు నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి ఉమ్మడి జిల్లాల ఉద్యోగిని ఉద్యోగులు హాజరైయ్యారు. ఈ సంఘ నూతన అధ్యక్షుడిగా చిత్తూరు జిల్లా పి. కొత్తకోట ఎస్సీ బాలుర వసతి గృహంకు చెందిన ఎస్. జ్ఞాన శేఖర్‌ను నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలోని 2650 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

బైరెడ్డిపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మండలంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పండుగ వాతావరణంలాగాజరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల వైఎస్ఆర్సిపి నాయకులు, రాష్ట్ర వైఎస్ ఆర్సిపి కార్యదర్శి మెగసాల కృష్ణమూర్తి, బైరెడ్డిపల్లి మండల ఎంపీపీ మోగసాల రెడ్డప్ప,పంచాయతీ సర్పంచులు,ఎంపీటీసీలు స్వచ్ఛందంగా పాల్గొని పుట్టినరోజు కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

సోమల, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం విజయవంతంగా నిర్వహించామని సోమల పీహెచ్సీ వైద్యాధికారి జయసింహ అన్నారు. 81 చిన్న ఉప్పరపల్లి ఆరోగ్య కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ మునీశ్వరరావు పోలియో చుక్కలు వేయడం ప్రారంభించారు. అలాగే ఇరికి పెంటలో ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస నాయుడు పొదలగుంటపల్లిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గందోడీ బాబురావు గల్లావారిపల్లిలో శేఖర్ తదితరులు పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు.

ఓబిలి నారాయణరెడ్డి మృతి టీడీపీకి తీరని లోటు

యర్రావారిపాలెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త: యర్రావారిపాలెం మండల నాయకులు ఓబిలి నారాయణరెడ్డి మృతి టీడీపీకి తీరని లోటని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఆదివారం యర్రావారిపాలెం మండలం, కమలయ్యగారి పల్లి పంచాయతీకి చెందిన ఓబిలి నారాయణరెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, పార్లమెంటు కార్యదర్శి మధు, యూత్ ప్రెసిడెంట్ నిరంజన్, చిత్తూరు పార్లమెంట్ కన్వీనర్ మల్లూరి దేవి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఉపాధ్యక్షురాలు శివ రాణి, ఏఎంసీ డైరెక్టర్ కుంభ నాగరాజ, రైతు కార్యదర్శి ప్రసాద్ నాయుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిన్నప రెడ్డి, కేశవులు నాయుడు, జైపాల్ రెడ్డి, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యువత అధ్యక్షులు నిరంజన్ జన్మదిన వేడుకలు

యర్రావారిపాలెం, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మండల తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు నిరంజన్ జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. యర్రావారిపాలెం మండలం బోడేవాండ్లపల్లి శివాలయం దగ్గర కూటమి నాయకులతో కలసి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, పార్లమెంటు కార్యదర్శి మధు, యూత్ ప్రెసిడెంట్ నిరంజన్, చిత్తూరు పార్లమెంట్ కన్వీనర్ మల్లూరి దేవి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఉపాధ్యక్షురాలు శివ రాణి, ఏఎంసీ డైరెక్టర్ కుంభ నాగరాజ, రైతు కార్యదర్శి ప్రసాద్ నాయుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిన్నప రెడ్డి, కేశవులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందూ సమ్మేళనం

పుంగనూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ట్టణంలోని బిఎంఎస్ క్లబ్ ఆవరణంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం విజయవంతమైంది. వేలాదిగా హిందువులు తరలిరావడంతో సభాస్థలి జనసంద్రంగా మారింది. పట్టణ వీధుల ర్యాలీలో పాల్గొన్న ప్రజలు కాషాయ రంగు జెండాలను చేతబట్టి హిందూ ఐక్యతను చాటిచెప్పారు. సభాస్థలిలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్క భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో రఘునాథ శాస్త్రి త్రిమూర్తుల రెడ్డి విజయ శంకర్ బాలసుబ్రమణ్యం సుకుమార్ బాబుమనీప్రేమ్‌శివ హిందూ సంఘాల ప్రతినిధులు సంఘ కార్యకర్తలు వందలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

సంబరంగా జగన్ జన్మదిన వేడుకలు

పుంగనూరు రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డప్ప, మున్సిపల్ ఛైర్మన్ అలీమ్ బాషా, నాగభూషణం, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరుహెల్త్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు : కడ పి.డి

కుప్పం, డిసెంబర్ 21 ప్రభాతవార్త: నియోజకవర్గస్థాయిలో ప్రతి సోమవారం కుప్పం మండల కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంను 22 వతేది అనివార్య కారణాలచేతరద్దు చేసినట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ప్రజలు గమనించాలని కోరారు.

పోలియో రహిత సమాజం ఆవశ్యం : ఆర్టీసీ వైస్ ఛైర్మన్

కుప్పం,డిసెంబర్ 21 ప్రభాతవార్త : దేశంలో పోలియో రహిత సమాజం ఆవశ్యకత ఎంతైనాఉందని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో ఆయన పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబుతో కలసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కమీషనర్ శ్రీనివాసరావు, కడ సభ్యుడు రాజ్‌కుమార్, ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కౌన్సిలర్లు జిమ్‌దాము, జాకీర్, సోమశేఖర్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కెజిబివి విద్యార్థినులు

కుప్పం, డిసెంబర్ 21 ప్రభాతవార్త : స్థానిక పరమసముద్రం వద్ద గల కస్తూరిబా గురుకుల పాఠశాలవిద్యార్థినులు రాష్ట్రస్థాయి కెరీర్ ఎక్స్‌పో పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థినులు నివేదిత, రేవతి చిత్తూరులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఒకేషనల్ ట్రైనర్ సాయికుమారి అధ్వర్యంలో రూపొందించిన హోటల్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు జిల్లా స్థాయిలో ప్రథమస్థానం పొందింది. దీంతో వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

కుప్పం,డిసెంబర్ 21 ప్రభాతవార్త : మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కుప్పంలో ఎమ్మెల్సీ భరత్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి నేతలు, కార్యకర్తలకు పంచారు. అనంతరం అన్న దాన కార్యక్రమం జరిపించారు. ఎమ్మెల్సీ భరత్ మా ట్లాడుతూ మాజీ సిఎం వైఎస్ జగన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్ మంలో మండల కనీ వ్నర్ హెచ్ఎం మురుగేష్, రాష్ట్ర వన్నియకులక్షత్రియ విభాగం అధ్యక్షుడు హెచ్ఎం శ్రీను, నేతలు శ్రీనివాసమూర్తి, జివి రమేష్, జగన్, షౌకత్,ముత్తు తదితరులు పాల్గొన్నారు.

వి.కోట : వి.కోటలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ అధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక వైఎస్ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు ప ంచారు. కార్యక్రమంలో జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపిపి తమీమ్ ఖాన్, నేతలు పిఎస్ నాగరాజు, నరసింహనాయుడు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతిపురం : మాజీ సిఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను శాంతిపురం, రాళ్లబూదుగూరులలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స ంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నేతలు కోదండరెడ్డి, చ క్రపాణిరెడ్డి, దండపాణి, కృష్ణమూర్తి, విజయ్, శ్రీరాములు, చలపతి, నిసార్,చిన్

తిరుపతి డివిజన్

అయ్యప్పసేవలో ఎంఎల్ఏ బొజ్జల

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త : నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖ శాంతులతో తులతూగాలని పంటలు బాగా పండాలని శబరిమల అయ్యప్పను వేడుకున్నానని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన శబరిమల అయ్యప్ప సేవలో పాల్గొన్నారు. ఆయన పరిధిలోని శ్రీకాళహస్తి, గుడిమల్లంలోని పరశురామేశ్వరాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను కీలకంగా వ్యవహరిస్తున్నారు, ధార్మిక కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తున్నారు.ఈ నేపథ్యంలో ధనుర్మాసంలో అయ్యప్ప దర్శనం కోసం భక్తులు తరచూ వెళుతుంటారు.ఈ నేపథ్యంలో సుధీర్‌రెడ్డి అయ్యప్పను దర్శించుకొని పూజలు జరిపారు.మొక్కులు తీర్చుకున్నారు.

టౌన్‌బ్యాంక్ చైర్మెన్‌చే పల్స్‌పోలీయో

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త: పట్టణంలోని 11 వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో టౌన్‌బ్యాంక్ చైర్మెన్ షేక్.ఖాదర్‌బాషా శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు చిన్నారులకు పల్స్‌పోలీయో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఖాదర్‌బాషా మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయాలన్నారు.ఆయనతో పాటు తిరుపతి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇస్రుత్ ఉపాధ్యాయురాలు,సుజాత,ఎఎన్ఎంలు ఉన్నారు.

ఎన్జీవోఅధ్యక్షునికి ఘన సన్మానం

తొట్టంబేడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఎపిఎన్జీఓ నూతన అధ్యక్షులు చల్లా చెంచురత్నం యాదవ్ ఆదివారం శ్రీకాళహస్తి మార్కెట్ యార్డ్ డైరక్టర్ ఎన్నికైన సందర్భంగా భాస్కర్‌పేటలోని చాముండేశ్వరి కళ్యాణ్ సదన్ నందు ఆయన మిత్రుల సారధ్యంలో ఘనసన్మానం చేశారు.ఈ మేరకు సన్మానించిన వారిలో సజ్జా.చంద్రమౌళి, బాలాజి,పి. జగదీష్,కపిల్‌లు ఉన్నారు.

బాడీబిల్డర్‌ను సత్కరించిన కమిషనర్

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని సచివాలయంలో పని చేస్తున్న ప్లానింగ్ కార్యదర్శి షేక్ జావిద్‌ను ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ భవవాని ప్రసాద్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పరిదిధిలోని సచివాలయంలో ప్లానింగ్ కార్యదర్శిగా పని చేస్తూ తన వ్యాపకాన్ని సాధన చేస్తూ జాతీయ స్థాయిలో జరిగిన ఐసిఎన్ బాడీ బిల్డర్స్ పోటీల్లో మొదటి స్థానం సాధించి బంగారు పతకాన్ని సాధించటం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమాల్లో కమిషనర్ భవాని ప్రసాద్‌తో పాట్టు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఎంప్లాయిస్‌యూనియన్ ఎన్నికలు

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి డివిజన్ రెవెన్యూ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఆదివారం శ్రీకాళహస్తిలో జరిగి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి అందించిన సమాచారం మేరకు అధ్యక్షులుగా జి.సత్యప్రసాద్ (డిటి రేణిగుంట) అసోసియేట్ అధ్యక్షులుగా భార్గవి (ఏర్పేడు తహశీల్దార్) ఉపాధ్యక్షులుగా ఏ.ప్రేమసాయి(డి.టి ఏర్పేడు), మరో ఉపాధ్యక్షులుగా మహిళ ఓ.కె.రోజారాణి (తహశీల్దార్ నారాయణ వనం).మరో ఉపాధ్యక్షులుగా వై.చంద్రబాబునాయుడు(డెప్యూటీ తహశీల్దాన్ నాగలాపురం), కార్యదర్శిగా ఏ.కే ప్రేమ్ కుమార్ (డెప్యూటీ తహశీల్దార్ శ్రీకాళహస్తి), సహాయ కార్యదర్శులుగా బి.నారాయణస్వామి(సీనియర్ అసిస్టెంట్ తొట్టంబేడు), ఎన్ సాయి సుషాంత్(ఓ.యస్,శ్రీకాళహస్తి),యు.జయకృష్ణ(ఆర్ఐ రేణిగుంట) కోశాదికారిగా ఎంయు వసత్‌రాజ్(డెప్యూటీ తహశీల్దార్ కెవిబిపురం)కార్యనిర్వాహక సభ్యులుగా ఎల్ పునీధ రాణి (డెప్యూటీ తహశీల్దార్,ఆర్‌డిఓ శ్రీకాళహస్తి), టి.కుప్పయ్య (జూనియర్ అసిస్టెంట్ శ్రీకాళహస్తి), జిఆర్ ఉదినేష్ ప్రభూ(జూనియర్ అసిస్టెంట్ పిచ్చాటూరు), కె.నిధిన్ (నారాయణ వనం)లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త : బహాదూరు పేట మున్సిపల్ అప్పర్(ప్రైమరి (హెచ్) పాఠశాలలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆ వార్డుకు చెందిన తెలుగుదేశం నాయకుడు మాజీ టౌన్‌బ్యాంకు డైరెక్టర్ బాలు ఢిల్లిబాబు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఎఎన్ఎంలు,వైద్యశాఖ అధికారి పాల్గొన్నారు.

శివయ్య సేవలో హైకోర్టు జడ్జి జయసూర్య

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం రాష్ట్ర హైకోర్టు జడ్జి నయనాల జయసూర్య కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అలాగే న్యాయశాఖకు చెందిన తిరుపతి ప్రోటోకాల్ జడ్జి గురునాథం, స్థానిక జడ్జిలు శ్రీనివాస్‌నాయక్, బేబీరాణి కృష్ణప్రియ, సూపరింటెండెంట్ రవి, సిబ్బంది స్వాగతం పలికారు.ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఏర్పాట్లును ఆలయ ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడుపర్యవేక్షించారు.

పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి : ఎంపీపీ నిర్మల

తొట్టంబేడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తొట్టంబేడు ఎంపీపీ ఉన్నం నిర్మల వాసుదేవ నాయుడు అన్నారు. ఆదివారం మండలంలోని పొయ్య ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ పోలియో చుక్కల కార్యక్రమంలో చిత్తూరు ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, తొట్టంబేడు పిహెచ్సి వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో..!

తొట్టంబేడు మండలం కొణతనేరి గ్రామపంచాయతీలో గాలి మురళినాయుడు, మండల మాజీ అధ్యక్షులు గోగినేని భాస్కర్ నాయుడు, చిన్నపిల్లలకు రెండు చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ అమ్మణమ్మ, సువార్త, కొణతనేరి అంగన్వాడీ టీచర్ గాలి దివ్యభారతి, అరుణ, సంధ్య ఆశా వర్కర్, గాలి సుధాకర్ నాయుడు, వసంతం ప్రకాష్ నాయుడు, గాలి బాలాజితదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

ఘనంగా చిలక మహాలక్ష్మి వ్రతం

తొట్టంబేడు,డిసెంబర్ 21 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని శుభం ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న చిలక మహాలక్ష్మి ఆలయంలో సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రతాన్ని సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. 50 మంది దంపతులు వ్రత పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. నూతన ఆలయంలో వెలిసి ఉన్న చిలక మహాలక్ష్మి ఆలయంలో సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రతాన్ని రామదూత అవధూత శిష్య బృందం ఆధ్వర్యంలో వ్రత పూజలు చేపట్టారు. ఆలయ నిర్వహకులు చంద్రశేఖర్ నాయుడు, సిద్దులు నాయుడు నేతృత్వంలో కోటేశ్వరరావు జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో 50 మంది వ్రత పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి వి కిరణ్ కుమార్, ఉన్నవ్ వాసుదేవ నాయుడు, గుడ్లూరు మోహన్ కిషోర్ నాయుడు, విజయ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న జన్మదిన సంబరాలు

శ్రీకాళహస్తి,డిఎసెంబర్ 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘ నంగా నిర్వహించారు. వాడ వాడల్లో అన్నదానాలు ఏర్పాటు చేసారు. మాజీ శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. జగన్ ఛారిటబుల్ ట్రస్టు సారధ్యంలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ముఖ్యఅతిధిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు.వైయస్ ఆర్ సర్కిల్ వద్ద కంచిగురవయ్య అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు వవెంకటేశ్వర్లు, రామచంద్రారెడ్డి, సురేష్,కంఠా ఉదయ్ కుమార్, ఉత్తరాది శరవణ కుమార్, పఠాన్ ఫరీద్‌ఖాన్, కోగిల సుబ్రమణ్యం, మొగరాల గణేష్, చింతామణి పాండు,లీలా కుమార్, పత్తి మణి, ఫజల్ షేక్ అస్లం, వేలూరు రమేష్, యానాయద్య, జయకృష్ణారెడ్డి, కొల్లూరు హరినాద్‌నాయుడు తదితరులు ఎపాల్గొన్నారు.

శ్రీరామ్‌నగర్ కాలనీలో:

శ్రీకాళహస్తిలోని శ్రీరామనగర్ గిరిజన కాలనీలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డిచే సంబరాలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో అంకయ్య, మావిళ్ళ పల్లి వవెంకటేష్‌నాయుడు, పసల కృష్ణయ్య, సుధాకర్‌రెడ్డి, రాజారెడ్డి, వేదం శివ, రవి,వసంత్,తులసీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

పల్స్ పోలియో విజయవంతం

విజయపురం, డిసెంబరు 21 ప్రభాతవార్త: మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్టు వైద్యాధికారి వనజ తెలిపారు. మండలంలో 0-5 సంవత్సరాల లోపు పిల్లలు 3575 మందికి గాను 3443 మందికి పోలియో చుక్కలు వేసినట్టు తెలిపారు.

కేవీబీ పురంలో పోలియో చుక్కలు

కేవీబీ పురం, డిసెంబరు 21 ప్రభాతవార్త: కేవీబీ పురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 3100 మంది చిన్నారులైన బాల బాలికలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు.కార్యక్రమంలోవైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, హోమి యోపతి డా. రజని, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ేకేవీబీ పురంలో జగన్ జన్మదిన వేడుకలు

కేవీబీ పురం, డిసెంబరు 21 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కేవీబీ పురంలో వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 53వ జన్మదిన వేడుకలు ఆదివారం ఉదయం వైసీపీ పార్టీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ జన్మదిన కేక్ కట్ చేసి జై జగన్ అంటూ జేజేలు పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ రాయదుర్గం మునిలక్ష్మి నందకుమార్, వైస్ ఎంపీపీ సరస్వతి, రమేష్, జిల్లా నాయకురాలు బుర్ర మాధవిరెడ్డి, సంఘం అధ్యక్షుడు గొనిపురం రామువర్మ, సర్పంచ్ కె.గిరిరెడ్డి, ఎంపీటీసీ వి.అయ్యప్పరెడ్డి, మండల నాయకులు ఎస్ఎల్ పురం రమణ, గ్రామ కమిటీ నాయకుడు మనీ, పూడి మనీ, తాటిపర్తి రామిరెడ్డి పర్వతాల బాలసుబ్రహ్మణ్యం, చిరంజీవి, గోవర్ధన్, మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టూ వీలర్స్ మెకానిక్‌కు కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : రాష్ట్రంలో చాలా నిరుపేద కుటుంబాలకు చెందిన టూ వీలర్స్ మెకానిక్స్ కు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని దానిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి కూటమికి విజ్ఞప్తి చేశారు. స్థానిక గాంధీభవన్లో శనివారం ఏర్పాటు చేసిన అసోసియేషన్ నెలవారి సమావేశంలో 2026 సంబంధించిన క్యాలెండర్, డైరీని ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లేబర్ కమిషనర్ చిన్న లాలప్ప హాజరై క్యాలెండర్ను, డైరీని ఆవిష్కరించారు. చిన్న లాలప్ప మాట్లాడుతూ రాష్ట్రంలోని తిరుపతి టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో టూ వీలర్స్ మెకానిక్స్‌ల ఆర్థిక అభివృద్ధి వారి కుటుంబ సభ్యుల శ్రేయస్సుకు యుద్ధ సైనికుల పోరాడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి తో పాటు గౌరవ అధ్యక్షులు జలంధర్ జనరల్ సెక్రటరీ లక్ష్మణరావు సెక్రెటరీ గురువాచారి వైస్ ప్రెసిడెంట్ ప్రభు ట్రెజరర్ గౌస్ బాషా జాయింట్ సెక్రెటరీ తేజారెడ్డి కమిటీ ఇంచార్జ్ కేశవ ఎలక్ట్రిసిటీ ఇంచార్జ్ వికీ సభ్యులు నాగరాజు మురుగ ఇంద్ర, మెకానిక్స్ వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం : ఎంఎల్ఏ

చంద్రగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: పల్స్‌పోలియో కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. మండల పరిధిలోని ఆరేపల్లి రంగంపేట సచివాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 5825 మంది చుక్కలు వేయడం జరిగిందని మండల వైద్యాధికారి డాక్టర్ కుసుమ, డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ మరోసారి సిఎం కావాలి : హర్షిత్ రెడ్డి

రామచంద్రాపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త: రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరొక్కసారి ముఖ్యమంత్రి కావాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామాపురం కూడలి, సొరకాయల పాళ్యం, నెత్తకుప్పం గ్రామాలలో భారీ కేక్‌లు కట్‌చేసి జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపిపి లావణ్య, వైసిపి మండల అధ్యక్షుడు యద్దుల చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు వల్లేటి భానుకుమార్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఇరగం రెడ్డి, రేపల్లి చినబాబు, మునిరత్నం, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం : చినబాబు

రామచంద్రాపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త: పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఏపిఎంఎస్ఎంఈ డైరెక్టర్ నల్లపనేని చినబాబు అన్నారు. ఆదివారం కమ్మపల్లిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా రాయలచెరువు పేటలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ తేజేశ్వరీ, డాక్టర్ ఛత్రప్రకాష్‌రెడ్డి, డాక్టర్ పూర్ణ, డాక్టర్ జావెద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

చంద్రగిరి, డిశంబర్ 21 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ జన్మదిన వేడుకలను ఆదివారం చంద్రగిరిలో వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన మాజీ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కేక్‌కట్‌చేసి పార్టీ నాయకులకు తినిపించారు. అంతకు ముందు భారీ ఎత్తున భాణాసంఛా పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం నచ్చిన నేత జగన్మోహన్ రెడ్డి : బియ్యపు మధుసూదన్ రెడ్డి..

రేణిగుంట డిసెంబర్ 21 ప్రభాతవార్త: జనం మెచ్చిన నచ్చిన నేత జగన్మోహన్ రెడ్డి అని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలంలో వైసిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా రేణిగుంట విమానాశ్రయం వెళ్లే మార్గంలోని అక్షయ క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు వివిధ రకాల తిరుబండారాలు, మిఠాయిలు, పండ్లు దుప్పట్లు, బలవర్ధక పానీయాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాస్, మాజీ డిసిసి చైర్మన్ సిద్ధగుంట సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి తిరుమలరెడ్డి, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, రేణిగుంట మండల వైకాపాధ్యక్షుడు గంగారి రమేష్, రేణిగుంట పట్టణ వైకాపా అధ్యక్షుడు ప్రభాకర్, వైసీపీ జిల్లా నాయకులు జువ్వల దయాకర్ రెడ్డి,వైసీపీ నేతలు అబ్దుల్ ఖదీర్, షబ్బీర్ అహ్మద్, నాగరాజు, రేణిగుంట సర్పంచి నాగేశం, తూకి వాకం సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి, మండలంలోని వివిధ పంచాయతీలకు చెందిన వైసిపి నేతలు కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

రేణిగుంట,డిసెంబర్ 21 ప్రభాతవార్త: రేణిగుంట మండలంలో పల్స్ పోలియో ఆదివారం విజయవంతంగా జరిగింది. రేణిగుంట మండలంలోని అన్ని పంచాయతీలలోని గ్రామాల్లో, రైల్వే స్టేషన్, బస్టాండ్, విమానాశ్రయాల్లో రేణిగుంట మండల వైద్య ఆరోగ్య శాఖ అధికారి చక్రపాణి పరివేక్షణలో పల్స్ పోలియో బూత్లను ఏర్పాటు చేసి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ నందు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర వడ్డెర సంఘం కార్యదర్శి దేవేళ్ళ రమణ, రేణిగుంట మండల టిడిపి మాజీ ఎస్సీ సెల్ కన్వీనర్ నెల్లూరు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పుట్టగొడుగులతో మహిళలకు లాభదాయకం

తిరుపతి విద్య, డిసెంబర్ 21 ప్రభాతవార్త: పుట్టగొడుగులతో లాభదాయక ఆదాయాన్ని మహిళలు పొందవచ్చని ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి చౌదరి తెలిపారు. ఆదివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో, జె సి ఐ ఒడిసి, పద్మావతి మహిళా సంఘం సహకారంతో సంచిత ప్రాజెక్టు పేరుతో శెట్టిపల్లి వద్ద శబరి మహిళా వృద్ధాశ్రమంలో మహిళా సభ్యులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టగొడుగులతో మహిళలు వారి ఇంటి వద్ద సొంతంగా తయారీ చేయడమే కాకుండా లాభదాయక ఆదాయం ఉంటుందని తెలిపారు. ఇందులో 100 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు తిరుపతి తో పాటు రాయలసీమ జిల్లాలో మహిళా సభ్యులకు పుట్టగొడుగులు పెంపకంపై శిక్షణ ఇస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జెసిఐ తిరుపతి అధ్యక్షులు ముని లక్షి మ్మ తో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడిగా డాక్టర్ రవిరాజు

పుత్తూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : పుత్తూరు పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ పి.రవిరాజును 2026వ సంవత్సరానికి వాకర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. విశాఖపట్నంలో జరిగిన 34వ వాకర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సమావేశంలో అధ్యక్షుడగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈయనతో పాటు ఇంటర్నేషనల్ కార్యదర్శిగా కోనేటి రవిరాజు, కోశాధికారిగా చల్లా మునికృష్ణయాదవ్, బులెటిన్ ఎడిటర్‌గా శరత్‌కుమార్‌రాజు బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల వాకర్స్ ప్రతినిధులు, డిస్ట్రిక్ట్ 302 కోశాధికారి పి.ఎస్.కృష్ణమరాజు, సుభాషిణి హాస్పటల్స్ అధినేత డాక్టర్ శ్రీధర్‌రాజు, ఇంకా అసోసియేషన్‌కు చెందిన కె.ఎల్.మూర్తి, గుణశేఖర్‌రెడ్డి, జి.రామచంద్రరాజు, ఎన్.యువరాజు, మురగారెడ్డి, వెంకటరమణ, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాస్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

పుత్తూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని సెయింట్ జాన్ లూథరన్ చర్చ్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. రాస్ పొదుపు సంఘాల సభ్యుల నడుమ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ముఖ్య అతిథులుగా ఫాదర్ జాకబ్, లూథర్ విచ్చేసి శాంతి ప్రార్థనలు నిర్వహించారు. ఫాదర్ జాకబ్ మాట్లాడుతూ శాంతి, కరుణ, దయ, ఓర్పు వంటి సమాజ హిత లక్షణాలను జీసస్ ప్రబోధించారని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండగ క్రిస్మస్ అని తెలిపారు. కార్యక్రమంలో రాస్ సిబ్బంది వేదాచలం, బాలకృష్ణ, ప్రకాశ్, శేఖర్, మణి, ఏకాంబరం, ఉష, కనకవల్లి, జయలక్ష్మి, ధనలక్ష్మి, మీనా, రేవతి, భారతి, మునిరత్నమ్మ, సుజన, స్వాతి, శరవణన్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

పాకాల, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం పాకాల మండలంలో పెద్ద ఎత్తున సంబరాలు చేశారు.చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జగనన్న పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అక్కడే ఏర్పాటు చేసిన భోజనంను అందరికీ వడ్డించి ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు జగనన్నను దీవించాలని విజ్ఞప్తి చేశారు.

అన్న ప్రసాదాలకు రూ.పది లక్షలు విరాళం

వడమాలపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త: అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో అన్నప్రసాదాలకు ఓ భక్తుడు 10 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ చైతన్య ఆరె ఆదివారం ఆలయ అన్న ప్రసాదాలకు పది లక్షల రూపాయల చెక్కును ఆలయ అధికారి వేణుగోపాల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సూర్య కుమారాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, అర్చకులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో శిబిరాల పర్యవేక్షణ

తిరుపతి హెల్త్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ వి

ఘనంగా మాజీ సిఎం జన్మదిన వేడుకలు

దొరవారిసత్రం, డిసెంబర్ 20 ప్రభాతవార్త: మండలంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మండలంలోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి అనంతరం వైయస్సార్ పార్టీ అభిమానులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి, సీనియర్ నాయకులు మునస్వామి నాయుడు, నల్లారెడ్డి సురేష్ రెడ్డి, గోపిరెడ్డి వేమురెడ్డి, రాజగోపాల జలంధర్ రెడ్డి, రజిని జగన్మోహన్ రెడ్డి, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యూనియన్ నాయకుడు సత్యంకి సన్మానం

నాయుడుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త: యూనియన్ నాయకుడు సత్యంకు సన్మానం నాయుడుపేటలోని సీకేఎం కాంప్లెక్స్ వద్ద 48వ జన్మదినం సందర్భంగా లారీ వివిధ యూనియన్ నాయకుడు అయిన ఆమవరపు సత్యంని ఘనంగా ఆదివారం దుశ్యాలవాలతో సన్మానించారు. గత 25 సంవత్సరాలుగా కార్మిక నాయకుడిగా పేరుగాంచిన ఆమవరపు రఘురామయ్య, రమణమ్మ దంపతుల కుమారుడైన సత్యం ఒదిగి ఎదిగే అలవాటుతో అందరి మన్ననలు పొందారు. యన జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానంతో పాటు తదితర సేవా కార్యక్రమాలు చేపట్టారు. సర్కిల్ ఇన్స్పెక్టర్లు శశి, సురేంద్ర, టీచర్ యూనియన్ నాయకులు మురళి,వాసు, తోప్పాని రమణయ్య, వంశి, యూనియన్ నాయకులు, పార్టీలకు అతీతంగా అశేషంగా పాల్గొని ఆశీస్సులు అందించారు.

రెండు చుక్కలతో ప్రాణాన్ని కాపాడుకోండి : ఉయ్యాల

నాయుడుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త: రెండు చుక్కలే కదా అని ఆలస్యం చేయకుండా సకాలంలో పోలియో చుక్కలను వేయించుకుని నిండు జీవితాన్ని కాపాడుకోవాలని సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి, నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆ ప్రాంతవాసి బత్తల రాజేష్, కుంపటి శీను, బాలు శెట్టి, రోహిణి, హేమ, జ్యోతిష్, కూటమి నాయకులు కలిసి ఇంటింటికి వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

నాయుడుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త: వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అనేక సేవా కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో మేరీ వృద్ధుల ఆశ్రమం అన్నదానంతో పాటు, రక్తదాన శిబిరంలో 180 మందికి పైగా రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ప్రముఖ నాయకులు కేఎంఆర్ కన్వెన్షన్ అధినేత కలిగి మాధవరెడ్డి, ఓజిలి, నాయుడుపేట ఎంపీపీలు అరుణరెడ్డి, కురుగొండ్ల ధనలక్ష్మి, నాయుడుపేట మండల కన్వీనర్ తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, మాజీ ఏఎంసి తమ్మిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, పాదర్తి హరినాథరెడ్డి, ఓట్టూరు కిషోర్ యాదవ్, మద్దాలి సోమశేఖర్ రెడ్డి, వేణుంబాక మునుస్వామి నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగురయ్య

నాయుడుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ఆర్టీసీ బస్టాండ్ నందు నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగురయ్య, సెక్రెటరీ సుబ్రహ్మణ్యం పాల్గొని పిల్లలకి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నాగూరయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇవాళ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు చంద్రశేఖర్, కిరణ్, వెంకటేశ్వర ప్రసాద్, రామ్మోహన్, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమానికి మారుపేరు వైయస్ జగన్

తడ,డిసెంబర్ 21 ప్రభాతవార్త: సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తడ వైసిపి కన్వీనర్ కె.ఆర్యుగం పేర్కొన్నారు. ఆదివారం వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం తడ వైసిపి కన్వీనర్ కెళివి ఆర్యుగం ఆధ్వర్యంలో జరిగింది రమేష్, నందా రెడ్డి, మురుగన్, చిన్నప్పన్ రమేష్, వాసు మొదలయార్, మునిరత్నం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్,దొర రెడ్డి, వినోద్,అనిష్,రాజ్ కుమార్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుందాం

- వైసీపీ సీఈసీ సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి

కోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త: 2029లో జరిగే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని వైసీపీ సీఈసీ సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కోట క్రాస్‌రోడ్డులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, వైసీపీ పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి, దేవారెడ్డి నాగూర్‌రెడ్డి, యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, దువ్వూరు వెంకటరమణారెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, రేష్మా, సుధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని ఎమ్మెల్యే ముందుండి నడిపించాలి : పేర్నాటి

కోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త: గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేయడానికి అన్ని పార్టీలతో కలిసి ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ముందుండి ఉద్యమాన్ని నడిపించాలని వైసీపీ సీఈసీ సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి సూచించారు. ఆదివారం కోటలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తమ పార్టీ అధినేత 2019కి ముందు పాదయాత్రలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని జిల్లాగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ ప్రకారంలో పార్లమెంటు నియోజకవర్గాలను జిల్లాలుగా చేశారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్‌రెడ్డి, పాదర్తి రాధాకృష్ణారెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, దువ్వూరు వెంకటరమణారెడ్డి, యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, రేష్మా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుంది

బాలాయపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : మండలం వెంగమాంబపురం ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిని జోత్స్న ఆకస్మిక తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంటగది, స్టాక్ రూమ్, టాయిలెట్స్, గార్డెన్‌లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్స్ విద్యార్థులకు నాణ్యామైన విద్య, ఆహారం అందిస్తున్నట్లు ఏబిడబ్ల్యుఓ జోత్స్న తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, ట్యూటర్‌లను నియమించినట్లు తెలిపారు. ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

బాలాయపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: నిండు జీవితానికి రెండు చుక్కలు అన్న నినాదంతో బాలయపల్లి మండలంలో పోలియో డ్రాప్స్ కార్యక్రమాన్ని మాజీ మండల పార్టీ అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. పలువురు చిన్నారులకు ఆయన స్వయంగా పోలియో డ్రాప్స్‌ను రెండు చుక్కలు వేశారు. మండలంలో బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ సహా పలు ప్రధాన కుడళ్లలో వైద్యాధికారిణి డాక్టర్ లిఖితా, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు 55 పోలియో కేంద్రాల్లో, ఒక మొబైల్ కేంద్రంలో పోలియో డ్రాప్స్ వేస్తున్నారు.ఈ డ్రాప్స్ కార్యక్రమంలో సూపెర్వైజర్‌లు ప్రసన్న, సౌభాగ్యం తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం : రాజేష్

వెంకటగిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: పోలియో రహిత సమాజాన్ని స్థాపించడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు డాక్టర్ రాజేష్ తెలిపారు. వెంకటగిరి పట్టణం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు ఆనంద్, మాజీ సొసైటీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి కూడా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో పల్స్‌పోలియో

సూళ్లూరుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త: పట్టణంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పేర్నాడు పిహెచ్‌సి పరిధిలో పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సూళ్లూరుపేటలోని నాగరాజపురం, మండల పరిధిలోని కోటపోలూరు గ్రామాలకు వెళ్లి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పచ్చా మాధవనాయుడు, ఆలీభాయ్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన సంబరాలు

సూళ్లూరుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి వర్గం, మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి వర్గం పోటాపోటీగా ఈ వేడుకలు నిర్వహించారు. ఇరువర్గాలు స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్దనున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు స్వామిరెడ్డి, జెట్టి వేణుయాదవ్, మీజూరు రామకృష్ణారెడ్డి, చిలకా యుగంధర్, అయితా శ్రీధర్, బద్దెపూడి మోహన్‌రెడ్డి, సెంథిల్‌కుమార్, చిన్ని సత్యం, ఆబాక రమేష్‌రెడ్డి, కళత్తూరు శేఖర్‌రెడ్డి, వేనాటి సుమంత్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ముంగర అమరావతి, తుపాకుల ప్రసాద్, వెలమపాలెం కృపాకర్‌రెడ్డి, హుస్సేన్, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

వాకాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మండలం తూపిలి పాలెం గ్రామంలోని ఆదివారం సముద్రం తీరం వద్ద నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు, పిల్లలకు పల సరుకులతో పాటు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు స్వప్న ఆధ్వర్యంలో నాయుడుపేట రోటరీ క్లబ్, అమ్మ ఫౌండేషన్ దాతల సహకారంతో గిరిజన పిల్లలకు దుస్తులు, దుప్పట్లు, విద్యా సామాగ్రి, పల సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆనంద్ మాట్లాడుతూ విద్య అందించాలంటే తల్లిదండ్రులు పిల్లలను బడులకు పంపించాలని ఎంఈఓ ఆనంద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఆనంద్, నసీం అలీ, నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రెసిడెంట్ జిలాని భాష, స్టేట్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రెసిడెంట్ చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, సెక్రటరీ పసల వెంకటేశ్వర్లు, శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నీలం సురేందర్ రెడ్డి, అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు కృష్ణవేణి, నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య, సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, సభ్యులు బల్లి కిరణ్ కుమార్, రామ్మోహన్ రావు, చంద్రశేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాకాడులో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

వాకాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వాకాడు బజార్ వీధిలో ఆదివారం వైసిపి సీనియర్ నాయకుడు పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వందల మంది కార్యకర్తలతో వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైసీపీ నాయకులు బాణ సంచాలతో మారుమోగించారు.

వాకాడులో రక్తదాన శిబిరం

వాకాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వాకాడులో ఆదివారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎంవిరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ను నిర్వాహకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవి రావు ఫౌండేషన్ కార్యదర్శి ఎం విజయలక్ష్మి, ఎం సాయి సుమంత్, ఎం ధరణి, ఎం లహరి, రక్తదాతలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సాయిరామ్‌కు వాసవీక్లబ్ ఐకాన్ అవార్డు

సూళ్లూరుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్‌కు చెందిన అంతర్జాతీయ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సాయిరామ్ వాసవీ ఇంటర్నేషనల్ క్లబ్ వారు అందజేసే ప్రతిష్టాత్మకమైన ఉత్తమ ఐకాన్ అవార్డుకు ఎంపికయ్యారు. సాయిరామ్ శ్రీచైతన్య టెక్నో స్కూల్లో గతంలో ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. వాసవీ క్లబ్‌లో ఉత్తమ వాలంటీర్‌గా సేవలు అందిస్తున్నారు.

ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వం ప్రధాన కర్తవ్యం

గూడూరు రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌ను శాశ్వత పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన పల్స్ పోలియో కార్యక్రమంను, గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా, గూడూరు అర్బన్ పరిధిలోని చెన్నూరు తూర్పు వీధి నందు ఉన్న అంగన్వాడి కేంద్రంలో తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు శ్రీకాంత్ రెడ్డి, మాజీ చేనేత సొసైటీ అధ్యక్షుడు కటికాల శ్రీనివాసులు, మండల కార్యదర్శి అల్లం కృష్ణయ్య, నియోజకవర్గ సభ్యురాలు చెన్నూరు అంకమ్మ, శ్రీనివాసులు, మహేష్, చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జ్యోతి, ఏఎన్ఎం విజయలక్ష్మి, దయామని, సుబ్బరత్నమ్మ,ఉష, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ దేవస్థానం కమిటీ సభ్యుల సమావేశం

చిల్లకూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: చిల్లకూరు మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలసియున్న శ్రీముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ధికి మార్చి నెలలో జరగబోయే జాతర నిర్వహణ ఏర్పాట్లు గురించి ఆదివారం చైర్మన్ అధ్యక్షతన కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవస్థానం చుట్టూ సిసి రోడ్డు, భక్తులకు తాగునీటి సౌకర్యం కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణం తదితర విషయాలు చర్చించారు. ముఖ్యంగా దేవస్థానం, ఉద్యోగుల పై దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ చిల్లకూరు దశరథరామిరెడ్డి, కార్యనిర్వ హణాధికారి నవీన్ కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శాంతిపురంలో 95శాతం పోలియో చుక్కలు

శాంతిపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త :ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం మండలంలో విజయవంతమైంది. రాళ్లబూదుగూరు, శాంతిపురం పిహెచ్‌సిల పరిధిలో 0-5 ఏళ్లలోపు చిన్నారులు 6697మందికి గాను 95శాతం పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు వంశీకృష్ణ, ప్రసాద్ తెలిపారు.కార్యక్రమంలో ఎఎన్ఎంలు,ఆశ వర్కర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నగరిలో మోగిన జగన్నినాధం... ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

పుత్తూరు (నగరి), డిసెంబరు 21 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు నగరి పట్టణంలో ఆ పార్టీ నగరి ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి ఆర్.కె.రోజా నేతృత్వంలో ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. నియోజకవర్గం లోని అయి దు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ వేడుకల్లో భాగంగా తొలుత బైపాస్‌లో వున్న దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం టవర్ క్లాక్ సెంటర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. జై జగన్ అంటూ పార్టీ శ్రేణులు చేసిన నినాదాలతో నగరి మార్మోగింది. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. సుమారు 1500 మంది పేదలకు అన్నదానం చేశారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో జిల్లా క్రియాశీలక కార్యదర్శి లీలారామ్ సిద్దం చేసిన బాలింతలకు, రోగులకు పండ్లు, బ్రెడ్, బిస్కట్లు రోజా అందించారు.

చంద్రబాబు ప్రభుత్వానికి హెచ్చరిక:

చంద్రబాబు ప్రభుత్వంపై జనం విసిగిపోయి... జగనన్నకు మద్దతు పలికేందుకు సిద్ధంగా వున్నారని చెప్పడానికి జన్మదిన వేడుక జరిగిన తీరే నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. కూటమి పాలన దారుణంగా వుందని, పాలనలో చంద్రబాబు విఫలం చెందారని తెలిపారు. ఇవిఎంలను హ్యాక్ చేసి కుట్రపూరితంగా గత ఎన్నికల్లో గెలిచారని మాజీ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. కుల, మతాలు చూడకుండా జగన్ పాలన అందించారన్నారు. జగనన్నను ముఖ్యమంత్రి చేసేంత వరకూ అవిశ్రాంతంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు రాహుల్ రాజారెడ్డి, నగరి, పుత్తూరు మునిసిపల్ ఛైర్మన్లు పి.జి.నీలమేఘం, ఎ.హరి, పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తిరుపతి హెల్త్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను తిరుపతిలోని రష్ హాస్పిటల్ అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది, రోగులకు పంచి పెట్టారు. తిరుమలలో పల్స్ పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్సీ డాక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తిరుమలలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ దగ్గుబాటి శ్రీహరి రావులు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఎమ్మెల్సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ పోలియో చుక్కలు వేసుకోవడం వల్ల కలిగే ప్రాముఖ్యతని తెలియజేశారు.

పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే

పుత్తూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని తల్లితండ్రులంతా సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. ఆదివారం పుత్తూరు ప్రభుత్వా స్పత్రిలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పసిపిల్లలకు ఆయన స్వయంగా చుక్కలు వేశారు. మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యమని తెలిపారు. పోలియో చుక్కలు వంద శాతం సురక్షితమని, ఎటువంటి అపోహలు లేకుండా తల్లితండ్రులంతా తమ పిల్లలకు వేయించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ డి.ఎస్.గణేష్, మునిసిపల్ మాజీ చైర్మన్ బి.ఆర్.యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యత : కమిషనర్

శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పారిశుద్ధ్యానికి పెద్ద పీట వేస్తామని అలాగే ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న మున్సిపల్ పరిధిలోని రోడ్ల మరమ్మతులకు ప్రధాన్యా ఇస్తామని మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి మున్సిపాలిటి ఓ పుణ్యక్షేత్రంలో ఉందన్నారు. ఇక్కడ ప్రజల అవసరాలతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సదుపాయాలకు ప్రాధాన్య కల్గించాల్సి ఉందన్నారు. మున్సిపల్ ఆదాయ వనరులను అభివృద్ధి పరచుకొనుటకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశుద్ధ్యానికి సంబంధించి ఉన్న కార్మికులతో ఇటీవల జరిగిన గంగమ్మజాతరలో సమర్థ వంతంగా చర్యలు తీసుకున్నామన్నారు. అంతేకాక 15వ ఆర్థిక సంఘ నిధులతో శాశ్వత ఫలితాలనిచ్చే పనులు చేపడతామన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యంకు సంబంధించిన పనులను చేపడతామన్నారు. పట్టణంలో పందుల సంచారానికి సంబంధించి ఫిర్యాదులు అందుతున్నాయని పందుల పెంపకం దార్లతో సమీక్షించి ఊరుకు బయట కేంద్రాలు ఏర్పాటు చేసుకొనుటకు ఆదేశిస్తామన్నారు. ఇప్పటికి నాలుగైదు సార్లు పందుల పెంపకం దారులకు నోటీసులు ఇచ్చామన్నారు.కానీ వారి నుంచి స్పందన లేదన్నారు. కాగా ఇటీవల కురిసిన వర్షాలకు వార్డుల్లోని రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి.అయితే నవంబర్,డిసెంబర్ మాసాల్లో వర్షాలు కురుస్తున్నందువల్ల చర్యలు చేపట్టలేదన్నారు.ప్రస్తుతం ఏ ఏ వార్డులో రోడ్లు ధ్వంసమయ్యాయో గుర్తించి వాటిని మరమ్మతులు చేపడతామన్నారు. ఇక అభివృద్ధితో పాటు నిరుపేదలకు సంబంధించిన టిడ్కోఇళ్ళను లబ్దిదారులకు అప్పగించుటకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్థికంగా మున్సిపాలిటిని నిలబెట్టుకొనుటకు ఎంతో కాలంగా వేలం పాటలకు నోచుకొని షాపింగ్ కాంప్లెక్సులను వేలం పాటల ద్వారా నిర్వహిస్తున్నట్లు కమిషనర్ భవాని ప్రసాద్ వివరించారు.

ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు